క్లుప్తంగా

కాంగ్రెస్ నాయకుడి మృతి


పండరి (ఫైల్)

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొ డిసెల పండరి గౌడ్(75)అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. గతంలో మాజీ మంత్రి గడ్డెన్న హయాం నుంచి కాంగ్రెస్‌లోనే ఉన్నాడు. ఈయన గతంలో సింగిల్‌విండో చైర్మన్‌గా, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పని చేశారు. పండరిగౌడ్ అంతక్రియల్లో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

ముధోల్: తానూరు మండలం భోసి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని మంగళవారం అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై రాఫ్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతినిధులు రాజ్‌కుమార్, సభ్యులు శివ, జయంత్‌కుమార్, సాయికిరణ్, అవినాష్, రాజు తదితరులున్నారు.

నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ


బాసర బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా సామగ్రితో విద్యార్థినులు, నాయకులు

బాసర: రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పెన్నులు, నోట్‌బుక్‌లు, పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. మమ్మాయి సచిన్, నాయకులు పాల్గొన్నారు.

సాఠే విగ్రహానికి నివాళి

భైంసారూరల్: ప్రతిఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలని సాహిత్య సామ్రాట్ మాదిగ సంఘం సభ్యులు కత్తి బాబు అన్నారు. మంగళవారం మండలంలోని వాలేగాంలో అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. అంబేడ్కర్, సాఠే విగ్రహాలకు నివాళులర్పించారు. సాయినాథ్, భో జన్న, పోచిరాం, ఆనంద్, దినేశ్, మారుతి, గంగాధర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

కుంటాల: గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఏఈ మధు పేర్కొన్నారు. వినాయక నిమజ్జనోత్సవాల సందర్భంగా మండలంలోని ఓలా, లింబా(బి), లింబా(కె), కల్లూరు గ్రామాల్లో తక్కువ ఎత్తులో ఉన్న స్తంభాలు తొలగించి కొత్త స్తంభాలు అమర్చి సమస్య తీర్చారు. విద్యుత్తు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఏఈ కోరారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన


దెబ్బతిన్న పంట పరిశీలిస్తున్న ఏఈవో

పెంబి: భారీ వర్షాలకు మండలంలోని కడెం వాగు పరివాహక ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను ఏఈవో రాజ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. పంట నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు ఏఈవో పేర్కొన్నారు. చేన్లలో నీరు నిల్వకుండా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పత్తి పంటకు తెగులు లక్షణాలుంటే లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ మందు మొక్కల వేర్లు తడిచేలా పిచికారీ చేయాలని పేర్కొన్నారు. ఇందులో రైతులు ఉన్నారు.

మెనూ పాటించాలి

కుంటాల: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో అల్లాడి వనజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆదర్శ పాఠశాల, హాస్టల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు, ఏపీవో గట్టుపల్లి నవీన్, కార్యదర్శి రాజబాపు, టీపీ జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న వంతెన


ప్రమాదకరంగా రోడ్డు

కుభీర్: భారీవర్షాలకు మండలంలోని బెల్గాం గ్రామం వద్ద లోలెవల్ వంతెన సోమవారం కురిసిన వర్షానికి సగం వరకు దెబ్బతింది. దీంతో ప్రజలు భిక్కుభిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన పూర్తిగా తెగిపోకముందే ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని బెల్గాం వాసులు కోరుతున్నారు.

భారమవుతున్న సేద్యం

మద్దతు ధరలు పెరిగితేనే గిట్టుబాటు..



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు అయిటి మహేశ్. లోకేశ్వరం మండలంలోని నర్సాపూర్(జి)లో తనకున్న ఏడు ఎకరాల్లో వానాకాలంలో పత్తి పంట సాగు చేశాడు. ఇప్పటివరకు ఎకరాకు రూ.15వేల చొప్పున పెట్టుబడి పెట్టినట్లు పేర్కొంటున్నాడు. ఈసారి సాగు ఖర్చులు పెరగడంతో అప్పులు చేసి పంటలు పండిస్తున్నామని.. మద్దతు ధరలు పెరిగితేనే ఈయేడు తమకు గిట్టుబాటు అవుతుందని చెప్పుకొచ్చాడు.

- పెరుగుతున్న పెట్టుబడులు
- అల్లాడుతున్న అన్నదాతలు


లోకేశ్వరంలో సాగు చేసిన పత్తి పంట


అబ్దుల్లాపూర్‌లో వరి నాట్లు వేస్తున్న కూలీలు

లోకేశ్వరం: వ్యవసాయం రైతన్నకు భారమవుతోంది. అయితే అతివృష్టి, లేకుంటే వర్షాలు లేకపోవడం (అనావృష్టి)తో ఆశించిన దిగుబడులు రాకపోవడంతో కర్షకులను ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో దేవుడిపైనే భారమేసి సాగుకు సన్నద్ధమవుతున్నారు. గతేడాది కంటే ఈసారి భూమి దున్నేందుకు ట్రాక్టర్‌ఖర్చులు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగాయని అన్నదాతలు వాపోతున్నారు. పంటలకు మద్దతు ధరలను పెంచితేనే తమకు గిట్టుబాటు అవుతుందని కరుణించని దేవుడికి కష్టాలు చెప్పుకుంటూ సాగు బాట పడుతున్నారు.

జిల్లాలో పంటల సాగు వివరాలు..

జిల్లాలోని రైతులు ఖరీఫ్‌పై ఆశలు పెట్టుకున్నారు. గతేడాది వచ్చిన నష్టాలను పూడ్చుకునేందుకు సాగు పనులు ప్రారంభించారు. జిల్లాలో పత్తి 1.57 లక్షల ఎకరాల్లో, సోయా 1.05 లక్షల ఎకరాల్లో, 1.40 వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేస్తున్నారు. యాసంగిలో భూగర్భజలాలు అడుగంటడంతో వరి పొలాలు ఎండిపోయాయి. దీంతో పెట్టుబడుల భారం పడటంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈసారైనా అధిక దిగుబడులు సాధించి తమ అప్పులు తీర్చుకోవాలనే ఆశతో పంటలు సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పెరుగుతున్న ఖర్చులు..

వరి సాగుకయ్యే ఖర్చును భరించలేక రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఎకరం పొలం దున్నేప్పటి నుంచి పంట విక్రయించే వరకు సుమారు రూ.28 వేల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుక్కి దున్నేందుకు రూ.5వేలు, రూ.4,500, విత్తనాలు రూ.2వేలు నాటుకు రూ.5400, వరికోతకు రూ.3,200.. పత్తి పంట సాగుకు, సోయా సాగుకు సైతం ఖర్చులు పెరుగుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. పెట్టుబడి పెట్టినా దిగుబడులు లేక గిట్టుబాటు ధర కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి చేను సైతం

ధరలు పెరిగాయి



అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నాం. రెండేళ్లుగా ట్రాక్టర్ కిరాయి, ఎరువుల ధరలు మూడింతలు పెరిగాయి. మాకు ఏవుసం తప్ప మరోటి తెల్వదు. ఆశించిన దిగుబడులు రాక నిరాశ ఎదురైనా.. ఆశతో పంటలను పండిస్తున్నాం.

– గిర్మాయి చిన్నదేవన్న, కన్కపూర్

సమస్యలు పరిష్కరించాలని ఆశవర్కర్ల నిరసన


కుభీర్ పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు


మామడలో ఆందోళన చేస్తున్న ఆశవర్కర్లు

భైంసాటౌన్: తమ డిమాండ్ల సాధనకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పీహెచ్‌సీల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించినట్లు పలువురు ఆశాకార్యకర్తలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అర్బన్ పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ ఫిర్దోస్ జబీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25న కలెక్టరేట్ ఎదుట ధర్నా, సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్ ఉంటుందని.. కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఆశవర్కర్లు విజయ, లక్ష్మి, కౌసల్య, సాగర, సురేఖ, నాగిన్‌బాయి, అనిత, మౌనిక తదితరులున్నారు.

బాసర: బాసర ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మండలంలోని ఆశవర్కర్లు విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్ సిద్ధిక్‌కు వినతిపత్రం అందించారు.

కుభీర్: తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని ఆశవర్కర్లు కుభీర్ పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారి రాథోడ్ విజేశ్‌కు అందజేశారు.

మామడ: మామడ పీహెచ్‌సీ ఎదుట మండలంలోని ఆశవర్కర్లు ఆందోళనకు దిగారు. జూలై నెలకు సంబంధించి పారితోషికాలను చెల్లించాలన్నారు. నెలకు రూ.18వేలు అందించి ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు సుగుణ, సువర్ణ, వరలక్ష్మి, రాజమణి, అనిత, లావణ్య, ప్రమీల, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెంబి: పెంబి పీహెచ్‌సీ ఎదుట మండలంలోని ఆశవర్కర్లు నిరసన తెలిపారు. గంగామణి, స్వప్న, కమల, త్రివేణి, భారతి తదితరులు ఉన్నారు.

గ్రామాలకు బస్సు నడిపించాలని వినతి


లోకేశ్వరం : డీఎంకు వినతిపత్రం ఇస్తున్న నేతలు

నిర్మల్‌రూరల్: నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామానికి బస్సు నడపాలని గ్రామస్తులు మంగళవారం డీఎంకు వినతి పత్రం అందించారు. ముజ్గి నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లి వచ్చేందుకు విద్యార్థులు, ప్రజలు అవస్థలు పడుతున్నారని కోరారు. కొత్త షెడ్యూల్‌లో గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని డీఎం హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ పెద్దల్ల లావణ్య మహేందర్, బద్దం లింగారెడ్డి, గంగారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌కు బస్సు నడపాలి

లోకేశ్వరం: భైంసా డిపో నుంచి మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామం వరకు బస్సు నడపాలని అబ్దుల్లాపూర్ మోక్ష గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం భైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. భైంసా పట్టణం నుంచి అర్లి ఎక్స్‌రోడ్డు మీదుగా అబ్దుల్లాపూర్ వరకు, భైంసా నుంచి ముధోల్, అబ్దుల్లాపూర్ మీదుగా నందిపేట్ వరకు బస్సులను నడపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. మేనేజర్ సానుకూలంగా స్పందించారని గ్రామస్తులు పేర్కొన్నారు.

లూయిస్ డాగురేకు నివాళి


నిర్మల్‌లో అన్నదానం చేస్తున్న సభ్యులు


కుంటాలలో నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. ఖానాపూర్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నవీన్, కృష్ణస్వామి, ఎల్లయ్య, నర్సయ్య, మల్లేశ్, రాజు, లవకుమార్, నవీన్, సాయి పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని డవ్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్మల్ ప్రొఫెషనల్ ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సగ్గం వంశీ, సంఘం పట్టణ అధ్యక్షుడు కుమ్మరి శేఖర్, కృష్ణవర్మ, దొంతుల గంగాధర్, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

మామడ: మండలకేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం నిర్వహించారు. ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్ల ఆధ్వర్యంలో కెమెరా పితమహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సంఘం మండల అధ్యక్షుడు పాకాల ప్రవీణ్, సుధాకర్, రత్నయ్య, రమేశ్, చంద్రశేఖర్, ముత్యండేవిడ్, గంగాధర్ ఉన్నారు.

కుంటాల: మండలకేంద్రంలో లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి'

నిర్మల్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిర్మల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం అందించారు. ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు. వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాసం శ్రీధర్, ఉపాధ్యక్షుడు పోశెట్టి, కార్యవర్గ సభ్యులు ఎం.ఎ.వసీం, సాయన్న, వెంకగారి భూమన్న, మనోజ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

కుంటాల: ప్రభుత్వం సరఫరా చేసే యూరియాను మహారాష్ట్రకు తరలించొద్దని తహసీల్దార్ కమల్‌సింగ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంబకంటిలో ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ చేశారు. యూరియా, విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులకు రసీదు ఇవ్వాలని పేర్కొన్నారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై అశోక్, ఏవో విక్రమ్ తదితరులు ఉన్నారు.

'ఎంపీల అరెస్టు సరికాదు'

ముధోల్: ఓటర్ల తొలగింపుపై వివరణ కోరినందుకు ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం సరికాదని భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్‌నాథ్ నాయక్ మంగళవారం అన్నారు. ముధోల్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం వివరణ ఇచ్చి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కమిటీలో జిల్లావాసులు

నిర్మల్‌టౌన్: తెలంగాణ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కమిటీని మంగళవారం వరంగల్‌లో ఎన్నుకున్నారు. ఇందులో జిల్లాకు చెందిన కొందరు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సిరిగే రమేశ్, గుణవంత్ రావ్, సహాయ కార్యదర్శులుగా ఓరుగంటి విజయ్‌కుమార్, రవీందర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు రాము నియామక పత్రాలు అందించారు.

కంచె ఏర్పాటు చేయాలి

నిర్మల్: నర్సాపూర్(జి): మండలంలోని బామిని(బి)లో ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని మంగళవారం తహసీల్దార్ శ్రీకాంత్‌ను గ్రామస్తులు కోరారు. సమస్యను విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపి సమస్య పరిష్కరిస్తానని తహసీల్దార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

సదస్సు విజయవంతం చేయండి

భైంసారూరల్: భైంసా పట్టణంలోని సురలోక్ గార్డెన్‌లో ఈనెల 22న నిర్వహించే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధి గోనేకర్ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగా గ్రామంలో సన్నాహక సదస్సు పోస్టర్లు పంపిణీ చేసి మాట్లాడారు. సదస్సుకు మంద కృష్ణ మాదిగ వస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు నామత్కర్ దిగంబర్, షెల్కే ఆనంద్, గంగాధర్ పాటిల్, సాయినాథ్, మాధవరావు, గంగాధర్, శంకర్, గంగారాం, విఠల్, నాగోరావు, నాగ్‌నాథ్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

తానూరు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై షేక్ జుబేర్ అన్నారు. మంగళవారం మండలంలోని హిప్నెల్లి గ్రామ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది తదితరులు ఉన్నారు.

డీసీసీబీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు


రఘునందన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని పీచర గ్రామంలో మంగళవారం లక్ష్మణచాంద పీఏసీఎస్ చైర్మన్, ఉమ్మడి ఆదిలాబాద్ డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ సిబ్బంది, పలువురు నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ఉదయ్, ఏసీఈవో శ్రీనివాస్ రెడ్డి, క్లర్క్ నర్సయ్య, స్టాఫ్ అసిస్టెంట్ వెంకటరమణ, సాయికుమార్, సతీశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న ఎంసీ లింగన్న

ఖానాపూర్: పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని సంఘభవనంలో జరిగిన ఖానాపూర్ యూనిట్ సర్వసభ్య సమావేశం 2025–28 ఎన్నికల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సభ్యులు ఐక్యంగా ఉండి ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

ఖానాపూర్ కార్యవర్గం..

జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి గంగన్న, సహాయ అధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఖానాపూర్ యూనిట్ అధ్యక్షుడిగా ఏనుగు అశోక్‌రెడ్డి, కార్యదర్శిగా శెట్టి సుధాకర్, కోశాధికారిగా సామ లక్ష్మీనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడిగా కారింగుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గోపాల్‌రావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా సకీనా బాయి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కిషన్‌రావు, జాయింట్ సెక్రటరీగా రాజమౌళి, ప్రచార కార్యదర్శిగా బక్కయ్య, జిల్లా కౌన్సిలర్లుగా కాంతారావు, రమేశ్, నర్సింగ్‌రావు, జిల్లా యూనిట్ ప్రతినిధులుగా రాజేశ్వర్, పోతన్న, రమేశ్, శేఖర్ ఎన్నికయ్యారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలకు స్పందన


సారంగపూర్ : జామ్ అంగన్‌వాడీ కేంద్రంలో శిబిరం నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది


భైంసారూరల్ : మందులు అందిస్తున్న వైద్యులు


కుభీర్ మండలం శివుని గ్రామంలో..

సారంగపూర్: మండలంలోని జామ్, కౌట్ల(బి) గ్రామంలోని శాంతినగర్ కాలనీల్లో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ జవాద్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు, విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. జామ్‌లో 29మందికి, శాంతినగర్‌లో 32మందికి వైద్యపరీక్షలు నిర్వహించి తీవ్రంగా జ్వరంతో బాధపడే వారి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణమోహన్ గౌడ్, ఏఎన్‌ఎంలు రాధ, సునీత, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని మాటేగాం గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించి 300 మందికి వైద్యపరీక్షలు, పలువురికి మందులు పంపిణీ చేశారు. భైంసా డాక్టర్స్ అసోసియేషన్, కృపా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సికింద్రాబాద్ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డివిజన్ మేనేజర్ మహేశ్ మిట్ట, గ్యాస్ డీలర్ సత్యనారాయణగౌడ్, వైద్యులు కాశీనాథ్, నాగేశ్, ముత్యంరెడ్డి, కుమార్ యాదవ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండలంలోని శివుని గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ విజేష్, సూపర్‌వైజర్ సుగుణ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

సీనియర్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గం


ఖానాపూర్‌లో ఎన్నికైన కార్యవర్గం

ఖానాపూర్: ఖానాపూర్ సీనియర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పడాల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షుడిగా రాచమల్ల రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరిపురం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కోమటిపల్లి వేణుగోపాల్, కోశాధికారిగా మదిరె శ్రీనివాస్, సహ కోశాధికారిగా అమంద శంకర్, సమన్వయకర్తగా మంత్రరాజ్యం దేవేందర్, ఉపాధ్యక్షులుగా పల్లెర్ల శ్రీనివాస్, బండపాటి సంతోష్, అల్వాల శ్రీనివాస్, అలీం, ప్రవీన్, రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శులుగా చెట్‌పల్లి రాజు, దండు సతీష్, రఫీబాబా, డి.గంగాధర్, మణికంఠ, గంగాధర్, గౌరవ ముఖ్య సలహాదారులుగా కారింగుల వెంకటేశ్వర్లు, లాండేరి రాజారాం, ప్రచార కార్యదర్శులుగా ఫణీంద్ర, హరికృష్ణ, గంగాధర్ తదితరులు ఎన్నికయ్యారు.

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు


మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎస్సై సాయికిరణ్

కడెం: భారీవర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు పరిసరాల్లోకి ఎవరూచేపల వేటకు వెళ్లొద్దని ఎస్సై సాయి కిరణ్ మత్స్యకారులకు సూచించారు. కడెం ప్రాజెక్టుకు భారీగా వరద రావడం, ఓ వ్యక్తి గల్లంతవడంతో చేపల వేట నిషేధించిన విషయం తెలిసిందే. గేట్లు ఎత్తే సమయంలోనే తమకు చేపలు దొరకుతాయని.. నాలుగు రోజులుగా తాము జీవనోపాధి కోల్పోతున్నామని పలువురు మత్స్యకారులు మంగళవారం బోటింగ్ పాయింట్ వద్ద ఎస్సైతో వాపోయారు. కొందరు మత్స్యకారులు తెప్పలతో చేపల వేటకు వెళ్లారు. అనంతరం వారికి ఫోన్‌లో సీఐ అజయ్, ఎస్సై నచ్చజెప్పడంతో సదరు మత్స్యకారులు వెంటనే తిరిగి ఒడ్డుకు వచ్చారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

లోకేశ్వరం: వ్యాధుల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో సోలమాన్ రాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయపూర్‌కాండ్లీ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీవో సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులు, కిచెన్ గార్డెన్, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను పంచాయతీ కార్మికులతో తీసివేయించారు. హెచ్‌ఎం దేవిదాస్, పంచాయతీ కార్యదర్శి నారాయణ్ ఉన్నారు.

నిల్వనీటిని పారబోయాలి

నిర్మల్: నర్సాపూర్(జి) మండలకేంద్రంలోని వార్డుల్లో మంగళవారం ఎంపీఓ తిరుపతిరెడ్డి పర్యటించారు. డ్రైడేలో భాగంగా పాత డ్రమ్ముల్లో నిల్వనీటిని పారబోయించారు. పంచాయతీ కార్యదర్శి రాథోడ్ కై లాస్, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899